## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 117

# అబ్రహాము యొక్క సంతానము శత్రువు గవినిని స్వాధీనపర్చుకొనును

## The Seed of Abraham will Posses the gate of the Enemy

ఆది 22:15-17, "యెహోవా దూత రెండవమారు పరలోకము నుండి అబ్రహామును పిలిచి యిట్లనెను, నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెను తీయక యీ కార్యము చేసినందున, నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రముల వలెను సముద్రతీరమందలి యిసుకవలెను, నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపచేసెదను; నీ సంతతివారు తమ శత్రువుల గవినిని స్వాధీనపర్చుకొందురు".

ఆత్మ సంబంధముగా మాట్లాడబడియున్నది, ఇక్కడ దేవుడు క్రీస్తును గూర్చి మాట్లాడుచున్నాడు, ఇస్సాకును గూర్చి కాదు, కాని ఆయన యొక్క విశ్వాస సంతానము. గలతీ 3:16 లో మనము ముందుకు చదివితే, "అబ్రహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్లు- సంతానమునలకును అని చెప్పక, ఒకనిగూర్చి అన్నట్లే- నీ సంతమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు", మరియు గలతీ 3:7లో అది ఇలా వ్రాయబడినది. "కాబట్టి విశ్వాస సంబంధులే అబ్రహాము కుమారులని మీరు తెలుసుకొనుడి". మరియు అతి ప్రాముఖ్యమైన దేమనగా గలతీ 3:29 లోని మాట, "మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాము ఎ యొక్క సంతానమైయుండి వాగ్ధాన ప్రకారము వారసులై యున్నారు"..

ఎఫెసీ 6:10-20 ప్రకారము, మనము చెడ్డదినమున జీవించుచున్నాము, మరియు రక్తమాంసములతో మనము పోరాడుటలేదని మనకు తెలుసు, కాని ప్రధానులతోను ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాధులతోను, దురాత్మల సమూహముతోను పోరాడుచున్నాము. ఈ లోకమును ఎవరు ఏలుచున్నారు? ప్రతిదేశముపై దయ్యము ఆధిపత్యము కలిగియున్నది. మొదటి గొప్పయుద్ధము పరలోకములో ప్రారంభమైనది, మిఖాయేలు అతని దూతలు, లూసిఫర్ అతని దూతలతో పోరాడుచున్నప్పుడు. అందుచేత పాపము యొక్క ఆరంభము భూమిమీద

కాదు, కాని పరలోకములో (యెహెజ్కేలు 28:1–19; యెషయ 14:12–15). అప్పుడు వాడు పరలోకములో నుండి భూమిమీదకు పడద్రోయబడ్డాడు. మరియు మానవాళి మీదకు వచ్చాడు. దూతల పోరాటము ప్రజల మధ్య యుద్ధముగా మారింది. సాతాను.

యొక్క ఉద్దేశ్యమేమనగా, దేవుడు తనకొరకు సృజించుకొన్న సృష్టిని పాడు చేయుటయే. కాబట్టి యుద్ధము భూమిమీద ప్రారంభమైనది. ఆ సమయము నుండి, అది మనలో ప్రారంభమైనది, మరియు ఆ సమయమునుండి, అది ముందుకు వెళ్ళుచున్నది.

మనము యుద్ధమునకు కదులుటకు ముందు, ఎక్కడ ఈ యుద్ధము జరుగుతుందో అది పరిష్కరించబడాలి. అది తప్పక ఎక్కడ పోరాడవలెనో, అది ఒక ఉమ్మడి భూమిగా తీర్మానించబడవలసి యున్నది. మరియు ఆ సమయము నుండి యుద్ధభూమిపై యుద్ధము ప్రచండముగా చెలరేగుచున్నది, అదే మానవ మనస్సు, మానవ ఆత్మ, అక్కడే యుద్ధము ఆరంభమైనది. మానవ మనస్సు యుద్ధభూమిగా ఎన్నుకొనబడినది. అది అక్కడ సంభవిస్తుంది, మరియు, కారణము తీర్మానములు మనసులో, తలలో చేయబడతాయి, హృదయములో. అందుచేత నీ యుద్ధభూమి నీ మనస్సుయైయున్నది; అక్కడే నీవు నీయొక్క శత్రువును కలుసుకొంటావు. మరియు సాతానుడు ప్రతిరోజు అక్కడ మనలను కలుసుకొంటాడు.

సాతానుడు ఈ అతిముఖ్యమైన భాగములో దానిని ప్రారంభించాడు, మనిషియొక్క మనసు, అసలైన వాక్యమును సందేహించియున్నదని అతడు జయము పొందాడు. అయితే సాతాను వాక్యమునకు తప్పు అనువాదమును ఇవ్వకముందు, వాడు దానిని అటు ఇటు త్రిప్పాడు, మరియు అది కలిగి యుండని దానిని ఏదో అక్కడ ప్రకటించియున్నాడు. (ఆది 3:1–7), మరియు దేవుడు ఈ ప్రాముఖ్యమైన భాగములోనికి, మనస్సులోనికి, ఆయన వాక్యమును ఉంచుట ప్రారంభించాడు.

దీనిని మనము పరిగణనలోనికి తీసుకొందాము : ఆత్మ యొక్క గర్భము మనస్సుయై యున్నది. మనస్సు ఒక పాత్రవలె యున్నది, అక్కడ మనము మంచినిగాని చెడునుగాని స్వీకరిస్తాము, దేవునియొక్క వాక్యమైనా లేక దయ్యము యొక్క తలంపులు

ప్రేరేపణలైనా.. తలంపులతో దయ్యము నుండి మనము దాడిచేయబడినట్లైతే, అది మన తప్పుకాదు, కాని వాటిని నిరాకరించుటగాని, బయటకు త్రోసివేయుట గాని, లేక వాటిని స్వీకరించిలోనికి రానిచ్చుటగాని, అనునది అది మనపనియై యున్నది.

మన మనస్సుగుండా ఏలుచున్నది ఏమిటి? మన ఆత్మగుండా. మరియు నీ ఆత్మ లోపల ముందుగా నిర్ణయించడిన ఒక బీజమున్నది, అదే నిత్యజీవమై యున్నది. అక్కడే నిజమైన జీవము యుంచబడియున్నది, మరియు జీవము జీవముతో ఐక్యమవుతుంది. పాపము అవిశ్వాసమై యున్నందున, (యోహాను 16:9), అది పాపముతో ఐక్యమవుతుంది, పాపము ఎంత వేషధారణగా యుంటుందంటే, చివరకు నీవు ఏ మాత్రము రక్షణ పొందనపుడు సహితము, నీవు రక్షణపొందియున్నావని నీవు తలుస్తావు. కాబట్టి నీయొక్క ఆత్మలో నిజమైన విత్తనము జీవపు అంకురము వుంటుంది, వాక్య సత్యమునందు విశ్వాసము గాని లేక అవిశ్వాసముగాని యుంటుంది (యోహాను 17:17),

వాక్య బీజము – ఆదినుండియూ దేవునిలో ఒక భాగమై యున్నది – మన ఆత్మలో అది దేవుని యొక్క వాక్యమును పట్టుకొన్నప్పుడు, ఈ విత్తనము ఆదినుండి యున్న వాక్యపు జీవపు అంకురము, దానిని లాగుకొంటుంది, మరియు పరిశుద్ధాత్మను తప్ప, సజీవముగా చేయబడిన దేవుని వాక్యమును తప్ప మరిదేనినీ అది అంగీకరించదు. అవును, జీవము మరియు అది లాగుకొనుచున్నప్పుడు, వాక్యము ద్వారా తప్ప మరిదేనినీ లాగుకొనదు. నీయొక్క ఆత్మలోయున్న వాక్యము, నీయొక్క రక్షణమూలమును, బయట భాగముగుండా, శరీరముగుండా లాగుకొని, నీ మనస్సుగుండా దానిని నీయొక్క ఆత్మలోనికి అందిస్తుంది. అయితే ఆత్మ లోకమును ప్రేమిస్తున్నప్పుడు, దాని భావము మరణము.

నీయొక్క ఆత్మ విశ్వాసము ద్వారాగాని లేక అనుమానములు ద్వారాగాని నియంత్రణ చేయబడుతుంది. అక్కడ నీ హృదయములోనికి ఒకే ద్వారమున్నది, అదే స్వేచ్ఛాసమ్మతితో కూడిన నైతిక బాధ్యత– నీ సొంత చిత్తము. మనము అనుమానములను గాని లేక విశ్వాసమును గాని స్వీకరించవచ్చు, మీరు ఏది పనిచేయుటను కోరుకొంటారో అది. దేవుని వాక్యము చెపుతుంది; “ఒక మనిషి, ఏవిధముగా ఆలోచిస్తాడో, ఆవిధముగానే అతడు యుంటాడు” (సామెతలు 23:7).

అన్నిటికంటె మొదటగా, దేవునియొక్క వాక్యము మనస్సును, ఆలోచనను మన ఊహలను శుద్ధిచేసి కడుగుచున్నది, దేవునియొక్క వాక్యముతో సమ్మతించని ప్రతి దానిని తొలగించుచున్నది. కాలువలు మరియు ప్రవేశములను శుద్ధిచేయు చున్నది (ఎఫెసీ 5:26). బైబిలు చెపుతుంది, క్రీస్తు తనయొక్క సంఘమును వేరుచేయు వాక్య జలముల ద్వారా శుద్ధి చేస్తాడు. శరీరములోని ఇంద్రియములన్నియు మరియు మనస్సులోని ఇంద్రియములన్నియూ, పరిశుద్ధాత్మ ద్వారా శుద్ధిచేయబడతాయి. అప్పుడు మనము ఆయన తలంచి రీతిగానే, మన సొంత హృదయములో తలంచుచూ, దేవునిపట్ల జాగ్రత్త కలిగి యుంటాము. అన్నీ దైవికమైన, జీవనదులు, సజీవమైన వాక్యపునదులు (యోహాను 7:37-39), శుద్ధిచేయబడిన మరియు సంపూర్ణముగా లోపరచబడిన కాలువలగుండా ప్రవహిస్తాయి. ఇక ఎంతమాత్రము నీ హృదయములో సందేహము లేదు, నీవు సంపూర్ణముగా నీయొక్క అవిశ్వాసమునకు చనిపోయి యున్నావు, మరియు క్రీస్తులో నీవు ఒక నూతనసృష్టిగా మారి యున్నావు (2 కొరింథీ 5-17). అప్పుడు ఈ కాలువలు ఖాళీచేయబడి, శుద్ధిచేయబడి, లోపట నుండి పరిశుద్ధాత్మతో నింపబడతాయి, అప్పుడు భక్తిహీనమైన సంగతులు, ఇక ఎంతమాత్రము మన జ్ఞాపకములోనికి పైకిరావు. మరియు ఆవిధముగానే అబ్రహాము యొక్క సంతానము, దీనికొరకుగాని, దానికొరకుగాని, వారు అది చేశారని గాని, నీవు లెక్కించవు, అది నీవు మరియు నీ దేవుడు మాత్రమే, ఇంకెవ్వరూ లేరు. అప్పుడు మనము క్రీస్తువలె మనమును ఆయన మనస్సు కలిగియుంటాము. తెll తll దారుడు. (ఫిలిప్పీ 2:5).

శత్రువును హృదయములో నుండి బయటకుత్రోసి, త్రోయబడి వెళ్ళగొట్ట బడినపుడు వాడు ఎల్లప్పుడు బయటనుండి లోనికి వచ్చుటకు రంధ్రము చేస్తాడు. కాని అబ్రహాము యొక్క సంతానము - నీలోని క్రీస్తు - దయ్యములన్నిటి కంటే దురాత్మలన్నిటి కంటే, (వాక్యమునకు వ్యతిరేకముగా నిలబడిన ఆత్మలు) ఈ లోకమును ఏలుచున్న వాటన్నిటికంటే బలవంతుడు (1 యోహాను 4:4). అతడు శాశ్వితముగా అతని శత్రువు యొక్క గవినిని, రోగమను గవినిని, శోధన అను గవినిని, మరణమను గవినిని, పాతళములను మృతుల లోకపు గవినిని స్వాధీనపర్చుకొంటాడు. హల్లెలూయ!

అయినను ప్రతిరోజు మనము మన మానవ మనస్సు అను యుద్ధభూమిపై మన శత్రువును కలుసుకొనుటకు సిద్ధపడాలి. వాడిని జయించుటకు గాను మనము వాడియొక్క ఎత్తుగడలను తెలసుకోవాలి. అయితే ఎన్నడూ దానిని మర్చిపోవద్దు; వాడు ఒక ఓడించబడిన శత్రువు! యేసుక్రీస్తు, వాగ్దానము చేయబడిన అబ్రహాము సంతానము, కల్వరిలో వాడిని సంపూర్ణముగా నిరాయుధానిగా చేసియున్నాడు, మరియు సాతానును మరియు వాడియొక్క దయ్యములన్నిటిని బాహాటముగా వేడుకకు కనపర్చియున్నాడు, మరియు మార్గములో నుండి దానిని దూరముగా తొలగించి, మేకులతో దానిని సిలువకు కొట్టియున్నాడు. (కొలస్సీ 2:13-15).

కాని యుద్ధము ముందుకు కొనసాగుచున్నది. సాతానుడు ఎక్కువగా, ఇంకా ఎక్కువగా అవిశ్వాసులు మరియు వేషదారుల హృదయములలో ఏలుచూ నిజ విశ్వాసులను కూడా మ్రింగివేయుటకు ప్రయత్నము చేయుచున్నాడు (1పేతురు 5:8). కానీ అబ్రహాము, యొక్క సంతానము, మనలోయున్న క్రీస్తు, జయశాలిగానే మిగిలి యుంటాడు! (కొలస్సీ 2:27), సాతాను వచ్చినపుడు, ఆరంభములోనే వాడిని ఉక్కిరి బిక్కిరి చేయుము! ఆరంభములోనే వాడిని చంపివేయుము! పరిశుద్ధాత్మద్వారా, ఆయన ప్రేరణ వాక్యముద్వారా, శరీరక్రియలను చంపివేయుము (రోమా 8:9-13), నీవు ఎంత కాలము యుద్ధములో నిలబడతావో అన్న విషయమును గూర్చి ఆలోచించవద్దు, నీవు దానిని చేయగలిగితనా లేక చేయలేక పోయినా, పరిశుద్ధాత్మ వీరుని వదులుటద్వారా, తిన్నగా యుద్ధమును అడ్డగింపుము, నీలోని క్రీస్తు, ఈ ఘడియకు అభిషేకించబడిన వాక్యము, అబ్రహాము యొక్క సంతానము, లూసిఫర్ను జయించినవాడు, ఎల్లప్పుడు దేవుని వాక్యముతో, యుద్ధభూమినొద్దకు వస్తాడు. ఏదియు ఆయనను ఆపలేదు! సాతానుడు కేవలము అబద్ధమాడుచున్నాడు. ఏలయనగా విశ్వాసపు కోటలో భద్రపర్చబడి నిలబడియున్న వారిమీద, వాడికి ఏమాత్రము చట్టపరమైన హక్కులేదు.

మహిమరాజు, నీ శరీరము మరియు ఆత్మలోని ప్రతి ద్వారముగుండా కదల గోరుచున్నాడు. ఆయన, క్రీస్తు, నిన్ను సంపూర్ణముగా స్వాధీనపర్చుకొన గోరుచున్నాడు. మరియు ఆయనే మహిమరాజు? అది ప్రభువై యున్నాడు, వాగ్దానము చేయబడిన అబ్రహాము యొక్క సంతానము, బలవంతుడు మరియు శక్తిమంతుడు, యుద్ధములో

బలిష్ఠుడైన ప్రభువు (కీర్తన 21:7-10), ఆయన మనలను, శత్రువు యొక్క గవినిల నుండి పాపము నుండి, అవిశ్వాసము నుండి, అనుమానముల నుండి, అవిధేయత నుండి, వ్యాధి నుండి, చింతనుండి, వ్యధనుండి పైకి లేవనెత్తువాడు, (కీర్తన 9:13), గాడాంధకారములో నుండి మరణాంధకారములో నుండి, నిన్ను నడిపించువాడు, పాప బంధకములను చెదరగొట్టువాడు, ఆయన, ప్రభువు, పరిశుద్ధాత్ముడు, యుద్ధములో బలవంతుడు, ఇత్తడి గడియలను విరుగొట్టువాడు, ఇనుప గడియలను కోయువాడు, భారములను మరియు బంధకములను విరుగగొట్టువాడు (కీర్తన 107:14-16). సమస్తమును బలిష్ఠుడైన రాజునకు, పరిశుద్ధాత్మునికి  అప్పగింపుము. నీలోని క్రీస్తు! ఇదిగో, ఆయన ద్వారమునొద్ద నిలబడియున్నాడు, అది ఇంకనూ దురాత్మశక్తుల చేత ఆక్రమించబడి యున్నది, ఆయన తట్టుచున్నాడు. (ప్రకటన 3:20).

శత్రువులు బాధించు దయ్యములు బయటకు తరిమివేయబడిన తరువాత, మనము నిజముగా చాలా జాగ్రత్తగా యుండాలి, అదే ఒకప్పుడు ఆ ద్వారములు శత్రువు ద్వారా నియంత్రించబడియున్నవి, ఇప్పుడు అవి మన రాజు ద్వారా ఏలబడతాయి. దయ్యము బయట నుండి తిరిగి లోనికి రావటానికి, దేవుని ఆలయము లోనికి రావటానికి, రంధ్రము చేయటానికి ప్రయత్నము చేస్తాడు, అదే మనము (హెబ్రీ 3:1-6), అయితే ఇంటిని కాయుచున్న యజమాని, నీయొక్క విశ్వాసమై యున్నది. మరియు బలమైనవాడు, వాక్యముచేత బంధించబడతాడు (మత్తయి 12:29).

శత్రవును మనము ద్వారముల వద్ద, ప్రవేశముల వద్ద, తలుపులనొద్ద మనము కలుసుకొంటాము.

ద్వారములు / శరీరములోనికి ప్రవేశములు:
- చూచుట
- వినుట
- వాసన
- స్పర్శ
- రుచి

ఈ శరీరము యొక్క అయిదు పంచేంద్రియములు చెప్పేది, దేవునియ్కొ వాక్యముతో సమ్మతించకపోయినట్లైతే, అప్పుడు మనము వాటి మాట వినకూడదు మరియు వాటిని నమ్మకూడదు.

ద్వారములు / మనస్సు యొక్క ప్రవేశములు :

0/oo తర్కము (ఎక్కువగా ఆలోచించుట, తీర్పుచేయుట, తర్కముగా ఆలోచించుట)

0/oo ఊహ (యోచించుట, ఊహించుట, ఆధారములేని ఊహ...)

0/oo మనస్సాక్షి (మంచి మనస్సాక్షి లేక దోషారోపణతోయున్న మనస్సాక్షిని కలిగియుండుట)

0/oo భావోద్రేకము ( ప్రత్యేకమైన అభిరుచులు కలిగియుండుట, ప్రాధాన్యత, ఉద్రేకములు, ఇష్టములు)

0/oo జ్ఞాపకము (గమనించుట, జ్ఞాపకములు).

ఇంకా ఈ మనస్సులోని పంచేంద్రియములు మనలను గమనింపచేస్తూ, వాక్యముతో సమ్మతించక పోయినట్లైతే, వాక్యసత్యముతో, మనలోపట (హృదయములో) అంతరంగములో యున్న పరిశుద్ధాత్మ, అప్పుడు మనము ఈ ద్వారములను తెరువరాదు, కాని వాటిని మూసియుంచండి. దేవుని యొక్క సూచన ఏమనగా: ఏ అవకాశమును, ఏ స్థలమును దయ్యమునకు ఇవ్వవద్దు (ఎఫెసీ 4:27). ఏదెను తోట మొదలుకొని మానవహృదయములో యుద్ధము ప్రచండముగా చెలరేగు

చున్నది, హవ్వ జ్ఞానయుక్తమైన తర్కమునకు తన మనస్సును తెరిచిన తరువాత, అందుచేత సంపూర్ణమైన, ఏడంతలదేవుని ఆయుధము, అది సహజాతీతమైనది. దానిని ధరించుట అవరసరమైయున్నది, మనము సంపూర్ణమైన దేవుని యొక్క వాక్యమును నమ్ముచుండగా, దాని ప్రకారము దానితో ప్రవర్తించండి (ఎఫెసీ 6:10-20).

క్రీస్తు అబ్రహాము యొక్క వాగ్దానసంతానమైయున్నాడు. మనము సిలువ వేయబడి, చనిపోయి, సమాధిచేయబడి, క్రీస్తుతో తిరిగిలేచినట్లైతే (కొలస్సీ 3:1-3), మరియు ఆయన ఆత్మద్వారా ఆయన శరీరములోనికి బాప్తిస్మము పొందినట్లైతే (కొరింధీ 12:13), మనమును వాగ్దానము ప్రకారము అబ్రహాము యొక్క సంతానమై యుండి, ఉచ్ఛరించబడని విమోచనా దీవెనలన్నిటికి మనము వారసులమై యున్నాము (గలతీ 4:17, 27-29).

Spiritual Building Stone No. 63 from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany,

There's Coming one with a messagethat's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, A.P., Pin-521 230.
Cell: 96033 51718
(First Print December 2015, 1000 copies)